నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

వంటింటిలోన వార్చిన గంజిని
నేలపాలు జేయు నేటి తరము
రెస్టరెంటులోన రెచ్చిపోయి
కుడుచు కార్ణుసూపులెల్ల కాంక్షతోడ

మీ
విజయ్రప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 135 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 12-8 -2025 పేజీలు |8 వెల: రూ. 5.0




## అణు బెదిరింపులకు భయపడం

- అమెరికా అండతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం పాక్‌కు అలవాటే..
- అణు బెదిరింపులపై తీవ్రంగా స్పందించిన భారత్

**న్యూఢిల్లీ,ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాకిస్థాన్ ఆర్మీ ఫీల్డ్ మార్షల్ సయ్యద్ అసిం మునీర్ .. భారత్‌కు అణు హెచ్చరికలు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన.. తమది అణ్వాయుధ దేశమని, అవసరమైతే అణుయుద్ధానికి దిగుతామంటూ బహిరంగంగా బెదిరింపులకు దిగారు. తాము నాశనమైతే.. తమతోపాటు సగం ప్రపంచాన్ని తీసుకెళ్తామంటూ -మిగతా 2 లో



## ఏంపీలకు మరో కొత్త నివాస సముదాయం

- కొత్త సముదాయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ఎంపీల నివాస సముదాయాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కలిసి మోడీ ఎంపీల ఫ్లాట్లు- ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇకపై ఎంపీల కొత్త నివాసాల్లో ఎటువంటి సమస్యలు ఎదుర్కోరని.. పనిపై ఎక్కువ దృష్టి పెడతారని చెప్పారు. అద్దె భవనాల నుంచి పని చేసే మంత్రిత్వ శాఖల అద్దె ఏటా రూ.1,500 కోట్లు- ఖర్చు అవుతుందని చెప్పారు. అలాగే ఎంపీలకు కూడా సరైన నివాసాలు లేకపోవడంతో ప్రభుత్వ ఖర్చులు కూడా చాలా -మిగతా 2 లో



## వచ్చే మూడురోజులు భారీ వర్షాలు


హెచ్చరిక జారీ చేసిన భారత వాతావరణ శాఖ

**న్యూఢిల్లీ**
దేశవ్యాప్తంగా వాతావరణం మళ్లీ ఒక్కసారిగా మారిపోతోంది. ఈ క్రమంలోనే భారత వాతావరణ శాఖ దేశంలోని పలు రాష్ట్రాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ-, ఉత్తరప్రదేశ్, బీహార్, ఝూర్ఖండ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో వచ్చే మూడు నుంచి ఏడు రోజుల వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అనవసర యాత్రలు చేయొద్దని ఐఎండీ అధికారులు సూచిస్తున్నారు. ఢిల్లీ-ప్రాంతంలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని ఐఎండి చెబుతోంది. ఇక్కడ ఎల్లో అలర్ట్ జారీ అయింది. గరిష్ట ఉష్ణోగ్రత 34-36శాతం. ఈ మధ్య, కనిష్ట ఉష్ణోగ్రత 26-28శాతం ఈ మధ్య ఉంటుందట. ఆగస్టు 13, 14 తేదీల్లో వర్షం కారణంగా -మిగతా 2 లో



## రాహుల్ అరెస్ట్

'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం



- మల్లికార్జున్ ఖర్గే ప్రియాంక, అఖిలేష్ తో సహా పలువురు ఎంపీలు అరెస్ట్
- ఎంపీల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ
- ర్యాలీని అడ్డుకుని బస్సుల్లో తరలించిన పోలీసులు
- పోలీసులు ,ఎంపీల మధ్య తోపులాట
- బారిగేడ్లు ఎక్కి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- అడ్డుకున్న పోలీసులు.. ఆగ్రహించిన ఎంపీలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని దిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను మార్గమధ్యంలో వాళ్లను అడ్డుకుని అరెస్టు చేశారు.. బిహార్‌లో ఓట్ల -మిగతా 2 లో



## సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

- రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ద్వారా సాయం
- మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి

**హైదరాబాద్,**
సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద సివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి -మిగతా 2 లో

## సీఎం రేవంత్‌తో పీసీసీ చీఫ్ బేటీ

- బీసీ రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ



**హైదరాబాద్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తాజా రీజకాయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృత్రంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ- నేతల అభిప్రాయాలను -మిగతా 2 లో

## అప్పులపై రేవంత్ చెబుతున్నవన్నీ అబద్ధాలే

- అప్పులు చేయడంలో కాంగ్రెస్ దూకుడు.. ఆస్తులు పెంచడంలో మాత్రం వెనుకడుగు
- రేవంత్ రెడ్డి వాస్తవాలు మాట్లాడాలి
- తమ హయాంలో రాష్ట్ర అప్పు 8 లక్షల కోట్లు కాదని, కేవలం 3.5 లక్షల కోట్లు మాత్రమే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,**
కేసీఆర్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు చేసిందని పిచ్చోడిలా గాయి గాయి చేసిన రేవంత్ రెడ్డి చెంప ఛెల్లుమనేలా కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఆరోపిస్తున్నట్టుగా తమ హయాంలో రాష్ట్ర అప్పు 8 లక్షల కోట్లు కాదని, కేవలం 3.5 లక్షల కోట్లు మాత్రమే -మిగతా 2 లో



## టెన్త్ పరీక్షలపై వెనక్కి తగ్గిన రాష్ట్ర ప్రభుత్వం

- పాత పద్ధతిలోనే పరీక్షలు!

**హైదరాబాద్,**
పదో తరగతి పరీక్షల్లో ఇంటర్నల్ మార్కులు ఎత్తివేయాలన్న నిబంధనపై రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. పాత పద్ధతిలోనే టెన్త్ పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ వెల్లడించింది. 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. -మిగతా 2 లో


## వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి

తరలింపు ప్రక్రియను అడ్డుకుంటే కఠిన చర్యలు

- ఇంకెంతమాత్రం జాప్యం చేయడం సరికాదు
- 6 వారాల్లోపు వీధి కుక్కలన్నింటినీ పట్టుకోవాలి
- రెబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన
- ఢిల్లీ అధికారులకు సుప్రీకోర్టు కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దిల్లీ, ఎన్సీఆర్‌లలోని అన్ని వీధి కుక్కల బెడదపై సుప్రీం తీవ్రంగా స్పందించిది. వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. అలాగే జంతు ప్రేమికులు ఈ విషయంలో అడ్డుకుంటే సహించేది లేదని తెలిపింది. ఈ పక్రియకు ఆటంకం కలిగించే ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా హెచ్చరించింది. 6 వారాల్లోపు వీధి కుక్కలన్నింటినీ పట్టుకోవాలని -మిగతా 2 లో



## ఈడి విచారణకు హాజరైన రానా

సుమారు నాలుగు గంటలపాటు విచారణ

**హైదరాబాద్,**
బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో సినీ నటుడు దగ్గుబాటి రానా సోమవారం ఇడి విచారణకు హాజరైయ్యారు. బషీర్‌బాగ్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రాంతీయ కార్యాలయంలో అధికారులు రానాను సుమారు నాలుగు గంటలపాటు- విచారించారు. విచారణ అనంతరం రానా మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. అయితే ఈ కేసులో రానా బ్యాంకు లావాదేవాలపై అధిరాకారులు విచిరించినట్లు- -మిగతా 2 లో

# రాహుల్ అరెస్ట్

(మొదటి తరువాయి)

జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు. అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మోహరించారు. ఈ రహదారిని బ్లాక్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని నిలువరించారు. విపక్ష ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడి నుంచి తరలించారు. పార్లమెంట్ భవన్ నుంచి ఈసీ ఆఫీస్‌కు మార్చ్ చేపట్టింది. విపక్ష ఎంపీలంతా ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వ్యతిరేక నినాదాలు చేశారు. అయితే అనుమతి లేదంటూ బారికేడ్ల దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతలో మహిళా ఎంపీలు, అఖిలేష్ యాదవ్ బారికేడ్లు దూకే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే ఆశ్చర్యంలో కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉండే శశిథరూర్ అనూహ్యంగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు, బిహార్ సమగ్ర సవరణ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈసీకి లేఖ రాశారు.

# సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

(మొదటి తరువాయి)

విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు.

ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. డిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

# అప్పులపై రేవంత్ చెబుతున్నవన్నీ అబద్ధాలే

(మొదటి తరువాయి)

అన్న నిజాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే ఒప్పుకుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల విషయంలో రేవంత్ రెడ్డి అండ్ గ్యాంగ్ చేసిన ఆరోపణలు పచ్చి అబద్దాలన్న సంగతి పార్లమెంట్‌లో ఇవాళ నిరూపించబడిందని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి రూ. 8 లక్షల కోట్ల అప్పులంటూ నిరాధార ప్రచారానికి దిగిన రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ముఖం ఎక్కడ పెట్టుకుంటారని కేటీఆర్ ప్రశ్నించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం తలకు మించిన అప్పులు చేయలేదని కేటీఆర్ తెలిపారు. తాము అధికారం నుంచి దిగిపోయిన తర్వాత అంటే 2024 మార్చి 31 నాటికి తెలంగాణ ప్రభుత్వ అప్పు రూ. 3,50,520.39 కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అనవసరంగా అప్పులు చేయలేదని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలకే కాకుండా, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఆస్తుల సృష్టి కోసమే తెచ్చిన అప్పులను ఉపయోగించిందని వివరించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు వివిధ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆ నిధులను ఖర్చు చేసిందన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ, సమర్థతతోనే రాష్ట్రం వేగంగా పురోగమించిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

అప్పుల కంటే ఆస్తుల విలువ ఎక్కువ

బీఆర్ఎస్ ప్రభుత్వం తెలివిగా ఆర్థిక నిర్వహణ చేసిన సంగతి కేంద్రం ఇచ్చిన నివేదికతో తెలుస్తుందని కేటీఆర్ అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ అప్పులు రూ. 3,50,520.39 కోట్లు అయితే, అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆస్తుల విలువ రూ. 4,15,099.69 కోట్లుగా ఉందని తెలిపారు. అంటే, అప్పుల కంటే ఆస్తుల విలువ రూ. 64,579 కోట్లు ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. గత ఆరు ఆర్థిక సంవత్సరాలుగా (2018-19 నుండి 2023-24 వరకు) ప్రతి ఏటా తెలంగాణ అప్పుల కంటే ఆస్తుల విలువ రూ. 50 వేల కోట్లకు పైగా పెరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సమర్థతకు ఈ గణాంకాలే నిదర్శనం అన్నారు.

అప్పులు చేయడంలో కాంగ్రెస్ దూకుడు..ఆస్తులు పెంచడంలో మాత్రం వెనుకడుగు

బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేస్తుందని ఆరోపించిన రేవంత్ రెడ్డి.. తాను ముఖ్యమంత్రి అయిన మరు క్షణం నుంచే విపరీతంగా అప్పులు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. 2023 డిసెంబర్ నుంచి అంటే అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వివిధ మార్గాల ద్వారా రూ. 1.5 లక్షల కోట్ల కంటే ఎక్కువ అప్పులు చేసినట్లు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అంగీకరించిన సంగతిని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టకుండానే, హామీ ఇచ్చిన ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలుచేయకుండానే రేవంత్ ప్రభుత్వం ఇన్ని లక్షల కోట్లు అప్పు ఎందుకు చేసిందో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వ అనాలోచిత, అస్తవ్యస్త ఆర్థిక నిర్వహణతో తెలంగాణ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోతుందని మండిపడ్డారు.

రేవంత్ రెడ్డి వాస్తవాలు మాట్లాడాలి

బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కేంద్రం ఇచ్చిన గణాంకాలపై ఏం సమాధానం చెబుతారని కేటీఆర్ ప్రశ్నించారు. నిజాలు తెలుసుకుని, నిరాధారమైన ఆరోపణలు మానుకుని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పారదర్శకత లేని ఆర్థిక విధానాలను అవలంబిస్తూ, అప్పులను ప్రజల మీద మోపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా తమ పరిపాలన గురించి సమీక్షించుకోవాలన్నారు.

# వీధికుక్కలను వెంటనే షెల్టర్లకు తరలించండి

(మొదటి తరువాయి)

తెలిపింది. అన్ని కుక్కలను క్రిమిరహితం చేసి శాశ్వతంగా ఆశ్రయాలకు తరలించాలని ఉత్తర్వులో న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ లేకుండా ఈ పక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది.వీటిని వెంటనే షెల్టర్లకు తరలించాలని అధికారులకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఈ ఆదేశాలు జారీ చేసింది. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని చెప్పింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. వీధి కుక్కల దాడుల వల్ల దిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయంపై



విచారణ కొనసాగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టు-కొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా దిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను అదేశించింది. వీధికుక్కల తరలింపు ప్రదేశాలపై జస్టిస్ పార్దివాలా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభిప్రాయాన్ని కోరగా.. ఇందుకోసం ఇప్పటికే ఓ ప్రదేశాన్ని గుర్తించారని తెలిపారు. జంతు హక్కుల కార్యకర్తలు స్టే ఆర్డర్ పొందడంతో ఆ పనులు నిలిచిపోయాయని న్యాయస్థానానికి వివరించారు. దీంతో ఆగ్రహించిన జస్టిస్ పార్దివాలా 'ఆ జంతు ప్రేమికులందరూ కలిసి రేబిస్‌తో ప్రాణాలు కోల్పోయిన వారిని తిరిగి తీసుకురాగలుతారా?' అని ప్రశ్నించారు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడానికి కూడా ఎవరికీ అనుమతి ఇవ్వొద్దని అన్నారు. కుక్కల కోసం వెంటనే షెల్టర్లను నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

# అణు బెదిరింపులకు భయపడం

(మొదటి తరువాయి)

తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మునీర్ వ్యాఖ్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది. మునీర్ అణు బెదిరింపులను తీవ్రంగా ఖండించింది. అమెరికా నుంచి పాక్ ఆర్మీ చీఫ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని పేర్కొంది.ఇలాంటి అణు బెదిరింపులకు భారత్ భయపడదని తెలిపింది. దేశ భద్రత కోసం ఎలాంటి కఠిన చర్యలకైనా వెనుకాడబోమని స్పష్టం చేసింది. ఈ మేరకు పాక్‌పై విరుచుకుపడుతూ భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. అమెరికా మద్దతిచ్చినప్పుడల్లా భారత్‌పై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం పాక్‌కు అలవాటేనని దుయ్యబట్టింది. అణ్వాయుధాల వినియోగంపై బెదిరింపులు పాక్‌కు అలవాటేనని పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యలతో ఆ దేశం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందో అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించింది. పాక్ అణ్వాయుధాలపై ఎవరి నియంత్రణ ఉందో దీన్నిబట్టే స్పష్టమవుతోందని పేర్కొంది. పాక్ సైన్యం.. తీవ్రవాద గ్రూపులతో చేతులు కలిపిందని విదేశాంగ శాఖ తన ప్రకనటలో వ్యాఖ్యానించింది.

# ఏంపీలకు మరో కొత్త నివాస సముదాయం

(మొదటి తరువాయి)

ఎక్కువగా అవుతున్నాయని వెల్లడించారు. నివాసాల కొరత ఉండడంతో 2014 నుంచి 2024 వరకు దాదాపు 350 మంది ఎంపీలకు కొత్త నివాసాలు నిర్మించినట్లు- తెలిపారు. తాజాగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనంలో 184 మందికి పైగా ఎంపీలు కలిసి నివాసం ఉండొచ్చని చెప్పారు. ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్‌లో కొత్త నివాస సముదాయాన్ని నిర్మించారు. -టైప్-÷ఎఒఒలో భాగంగా 184 ఫ్లాట్లతో బహుళ అంతస్తులతో ఈ నిర్మాణం చేపట్టారు. సోమవారం ఈ నివాసాన్ని ప్రారంభించే ముందు ప్రాంగణంలో సింధూర మొక్కను మోడీ నాటారు. అనంతరం కార్మికులతో సంభాషించారు. ప్రతీ ఫ్లాట్ చాలా విశాలంగా నిర్మించినట్లు తెలుస్తోంది.ఈ భవనం అల్యూమినియం షట్టరింగ్‌తో కూడిన మోనోలిథిక్ కాంక్రీటును ఉపయోగించి నిర్మించారు.

## వచ్చే మూడురోజులు
# భారీ వర్షాలు

(మొదటి తరువాయి)

చల్లగా అనిపిస్తుంది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, లక్నో, గోరఖ్‌పూర్, వారణాసి, మీరట్ వంటి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు ఉత్తరప్రదేశ్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఇక్కడ రోజువారి ఉష్ణోగ్రత 32-35శాతం. రాత్రి 24-27శాతం మధ్య ఉంటుంది. బీహార్‌లోని దక్షిణ జిల్లాలు గయా, పట్నా, నవాడా, భాగల్పూర్‌లలో ఆగస్టు 12 నుంచి 14 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక జారీ అయింది. నవాడాలో గంగా నది నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటు-తోంది. ఉత్తర బీహార్‌లో మోస్తరు వర్షాలతో పాటు- 40-50 కి.మీ వేగంతో గాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేశారు. కాబట్టి, ఈ ప్రాంతాల్లో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 12న రెడ్ అలర్ట్ జారీ అయింది. ఉత్తర కాశీ, రుద్ర ప్రయాగ్, చమోలీ, బాగేశ్వర్, పిథోరాగఢ్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాల్లో 13 సెం.మీ. కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందట. ఆగస్టు 13, 14 తేదీలకు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుంది. డెహ్రాడూన్, బాగేశ్వర్‌లలో భారీ వర్షాల కారణంగా పాఠశాలలు మూసివేశారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున, ఈ ప్రాంతంలో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్, సోలన్, షిమ్లా, సిర్మౌర్, మండీ, చంబా, కాంగ్రా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఆగస్టు 12న భారీ వర్షాలు, ఆ తర్వాత 13, 14 తేదీల్లో మోస్తరు వర్షాలతో పాటు 30-40 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా. మన తెలంగాణలో కూడా ఆగస్టు 17 వరకు భారీ వర్షాలు కురుస్తాయని ఒఃఉ హెచ్చరించింది. ఆగస్టు 13 నుంచి 17 వరకు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కాబట్టి, లోతట్టు- ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

# సీఎం రేవంత్‌తో పీసీసీ చీఫ్ బేటీ

(మొదటి తరువాయి)

పరిగణనలోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు- సమాచారం.

## టెన్త్ పరీక్షలపై వెనక్కి
# తగ్గిన రాష్ట్ర ప్రభుత్వం

(మొదటి తరువాయి)

పదో తరగతిలో ఇంటర్నల్ మార్కులను ఎత్తివేసి 100 మార్కులకు ప్రశ్నపత్రం రూపొందించాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గత ఏడాది నవంబర్‌లో జీవో జారీ చేసింది.అయితే ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన ఎన్‌సీఈఆర్‌టీ వర్క్‌షాపులో ఈ నిర్ణయంపై ప్రశ్నలు తలెత్తడంతో పునరాలోచనలో పడిన పాఠశాల విద్యాశాఖ అధికారులు.. పాత విధానాన్నే కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# ఈడి విచారణకు హాజరైన రానా

(మొదటి తరువాయి)

తెలుస్తోంది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్లకు తీసుకున్న పారితోషకం ఇతర వివరాలపై ఇడి అధికారులు రానాను ప్రశ్నించినట్లు- తెలిసింది. రానా తన బ్యాంకు సంబంధించిన లావాదేవీల వివరాలు అధికారులకు అందించారు. బెట్టింగ్ యాప్ కేసులో మనీలాండరింగ్ జరిగిందనే కోణంలో ఇడి వరుసగా నిందితులను విచారిస్తోంది. ఇప్పటికే నటు-లు ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకోండ, తాజాగా రానాను విచారించగా, రేపు నటి మంచులక్ష్మిని సైతం ఇడి అధికారులు విచారించనున్నారు. ఇప్పటికే విచారణకు రావాలని మంచు లక్ష్మికి అధికారులు నోటీ-సులు జారీ చేశారు. బెట్టింగ్ యాప్‌పై నటు-లు, టివీ హోస్ట్‌లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు 29 మందిపై రాష్ట్రంలోని పలు చోట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుల ఆధారంగా ఇడి రంగంలోకి దిగింది.

## 2025 ఆగస్టు 12, మంగళవారం




మాసం - పక్షం
శ్రావణ మాసం (అమాంత)
కృష్ణపక్షం
తిథి
తృతీయ - మ. 10:40 వరకు
చతుర్థి - ఆ తరువాత ప్రారంభం
నక్షత్రం
ఉత్తరభాద్రపద -ఉద. 6:41 వరకు
రేవతి -ఆ తరువాత ప్రారంభం
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: 4:31 - 5:16
అభిజిత్ ముహూర్తం: 12:00 - 12:52
అమృతకాలం: సా. 5:27 -7:09
అశుభ సమయాలు
రాహుకాలం: మ. 3:42 - 5:18
యమగండం: ఉ. 9:16 - 10:53
దుర్ముహూర్తం: ఉ. 8:09 - 9:01
& రా. 10:52 - 11:43
వర్జ్యం: సా. 5:27 - 7:09

# ఆదిత్యనగర్‌లో డ్రైనేజ్ సమస్యపై స్పందించిన కార్పొరేటర్



**హైదర్‌నగర్, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)** హైదర్‌నగర్ డివిజన్‌లోని ఆదిత్యనగర్ కాలనీలో భారీ వర్షాల వల్ల డ్రైనేజ్ నీరు పొంగి నిల్వవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ సిబ్బందితో కలిసి కాలనీని పరిశీలించారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు అధికారులను వెంటనే రంగంలోకి దింపి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని, సమిష్టి కృషితో కాలనీ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ మేనేజర్ ప్రియాంక, డ్రైనేజ్ సూపర్వైజర్ నరేంద్ర, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**ఆల్విన్ కాలనీ, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు పిల్లలకు ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ప్రారంభించారు. ఎల్లమ్మబండ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో మందులు అందజేయగా, కార్పొరేటర్, వైద్యులు మాట్లాడుతూ నులిపురుగులు అపరిశుభ్రత వల్ల వ్యాపిస్తాయని, పరిశుభ్రత పాటించడం ద్వారా వాటిని నివారించవచ్చని సూచించారు. భోజనం ముందు చేతులు కడుక్కోవడం, శుద్ధమైన నీటిని వినియోగించడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, గుడ్ల శ్రీనివాస్, వైద్యులు మౌనిక, సుజీలీల, కృష్ణవేణి, సంతోషి, రాజ్యలక్ష్మి, శిశిరేఖ, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# సివిల్స్ అభయ హస్తం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**రామగుండం, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సివిల్స్ ఆశావహులతో ముఖాముఖి చర్చ నిర్వహించి, పట్టుదల, క్రమశిక్షణతో విజయాన్ని సాధించవచ్చని సూచించారు. యువతకు మార్గదర్శకత్వం, మౌలిక సదుపాయాలు అందించేందుకు ఈ కార్యక్రమం ఉపయుక్తమని పేర్కొన్నారు.

# వృద్ధుల ఆశ్రమానికి భరోసా సేవా సంస్థ నుంచి సహాయ సామగ్రి



**కరీంనగర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ హౌసింగ్ బోర్డు ప్రాంతంలోని వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధుల ఆశ్రమానికి ఆదివారం బెడ్, సిట్టింగ్ చైర్, వాకర్ తదితర సహాయ సామగ్రిని అందించారు. ఈ కార్యక్రమం ఏనాగండ్ల జయప్రద జ్ఞాపకార్థంగా, వారి కుమారుడు శేఖర్ చేతుల మీదుగా నిర్వహించారు. వృద్ధులకు ఆసరాగా ఉండే ఈ సామగ్రి అందించడం పట్ల భరోసా సంస్థ అధ్యక్షుడు అకెనపల్లి నాగరాజు, విబి ఫౌండేషన్ ఛైర్మన్ వీరమధవ్ శేఖర్ కుటుంబానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు సభ్యులు, సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బండలేమురు దిమ్మ తొలగింపుపై బీజేపీ నేతల ఆగ్రహం



**మంచాల, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మంచాల మండలంలోని బండలేమురు గ్రామంలో బీజేపీ పార్టీ ఏర్పాటు చేసిన దిమ్మను తొలగించారని సమాచారం తెలుసుకున్న బీజేపీ నేతలు గ్రామాన్ని సందర్శించారు. మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింజమూరు వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దన్నే భాషయ్య తదితరులు దిమ్మ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శిని నిలదీయగా, ఆయన తక్షణమే యధావిధిగా దిమ్మను పునఃస్థాపిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మారగోని శ్రీశైలం, పాండాల జంగయ్య గౌడ్, కొంగర జనార్దన్ రెడ్డి, వేదిరే జగదీశ్వర్ రెడ్డి, కొంగర వెంకట్ రెడ్డి, మెండు వెంకటరెడ్డి, కొత్తపల్లి మహేందర్ గౌడ్, ఏరా రాజు ముదిరాజు, కొంగర శేఖర్ రెడ్డి, గంట నర్సిరెడ్డి, పెద్దిరెడ్డి యాదిరెడ్డి, వేదిరే రవీందర్ రెడ్డి, కార్యకర్తలు శివ, రామ్, లక్ష్మణ్, యువ నాయకులు జొన్నలగడ్డ వినోద్, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాలపోషమ్మ తల్లి ఆలయాన్ని దర్శించిన బీజేపీ నేతలు



**మంచాల, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మంచాల మండలంలోని బండలేమురు గ్రామ దేవత పాలపోషమ్మ తల్లి ఆలయాన్ని ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ తదితరులు దర్శించుకున్నారు. ఆలయ పూజారి ఆలయ ప్రాంగణంలో నీటి సౌకర్యం లేకపోవడంతో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని కోరగా, లచ్చిరెడ్డి తక్షణమే హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మారగోని శ్రీశైలం, పాండాల జంగయ్య గౌడ్, కొంగర జనార్దన్ రెడ్డి, వేదిరే జగదీశ్వర్ రెడ్డి, కొంగర వెంకట్ రెడ్డి, మెండు వెంకటరెడ్డి, కొత్తపల్లి మహేందర్ గౌడ్, శేఖర్ రెడ్డి, గంట నర్సిరెడ్డి, యాదిరెడ్డి, రవీందర్ రెడ్డి, యువ నాయకులు జొన్నలగడ్డ వినోద్, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో ఇసుక మాఫియా దోపిడీపై ఆగ్రహం




**హుస్నాబాద్, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం 1,400కే ఇసుక అందించాలన్నా, మాఫియా 6,000 వసూలు చేస్తోందని బీఎస్పీ నేత పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల అండతో పేద, మధ్యతరగతి ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. వెంటనే ఆర్డీఓ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆర్డీఓ కార్యాలయం వద్ద బీఎస్పీ ఆందోళనకు దిగుతుందని హెచ్చరించారు.

# దీనస్థితిలో ఘంటోని బాయి రహదారి

## -ఇబ్బందుల్లో ప్రజలు





**యాచారం, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
యాచారం మండలంలోని నందివనపర్తి అనుబంధ గ్రామం ఘంటోని బాయి రహదారి ఇటీవల వర్షాలతో తీవ్రంగా దెబ్బతింది. మేడిపల్లి-నందివనపర్తి మెయిన్ రోడ్ నుంచి గ్రామానికి వచ్చే మార్గంలో వర్షపు నీరు నిలిచిపోయి ప్రయాణికులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ రాకపోకలకు ఈ రహదారి కీలకంగా మారినప్పటికీ, మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి రహదారి పునరుద్ధరణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ నేత శ్రీధర్ మృతి



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మంచాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు శ్రీధర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ్ మల్లేష్, శ్రీధర్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీధర్ మృతి పట్ల పలువురు నేతలు, కార్యకర్తలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, కుటుంబానికి అండగా ఉంటామని పలువురు పేర్కొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకలకు చింతల రవి కుమార్‌కు ఆహ్వానం



**ఎల్బీనగర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు వనస్థలిపురం ఏ టైపు క్వార్టర్స్‌లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 16న శనివారం సాయంత్రం 7 గంటలకు జరిగే వేడుకలకు ముఖ్య అతిథిగా బీఆర్‌ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవి కుమార్‌ను పలువురు నివాసితులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి జ్ఞాపిక అందజేసి, వేడుకలకు హాజరై భక్తులకు ఆశీర్వచనాలు ఇవ్వాలని కోరారు. జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ కార్యక్రమానికి స్థానికులు ఉత్సాహంగా సిద్ధమవుతున్నారు.

# పోడు భూములకు హక్కులు కల్పించాలి

## పాదయాత్రపై ప్రభుత్వం స్పందించాలి: బీజేపీ నేత




**కరీంనగర్, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పోడు భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలని తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేశారు. దిండా గ్రామ బీసీ రైతులు 'చలో హైదరాబాద్' పేరిట పాదయాత్ర చేపట్టి రామకృష్ణ కాలనీకి చేరుకున్నారు. వారికి బస, భోజన వసతులు కల్పించినట్లు తెలిపారు. అటవీ అధికారుల వేధింపులతో దశాబ్దాలుగా సాగు చేస్తున్న రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. పాదయాత్రలో ఎలాంటి ఇబ్బంది వచ్చినా ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. పాదయాత్రకు స్థానిక బీజేపీ నేతలు, గ్రామస్తులు సంఘీభావం ప్రకటించారు.

## శ్రీ హెూమ్స్ కాలనీలో సీసీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన



**నిజాంపేట్, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి శ్రీ హెూమ్స్ కాలనీ 1ఏ, 2బి ప్రాంతాల్లో సీసీ రోడ్లు పూర్తిగా పాడవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా, సమస్యపై స్పందించిన ఆయన కార్పొరేషన్ నిధుల నుంచి 20 లక్షలు మంజూరు చేయించి సీసీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి, 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, గోంగుల జిత్తు, 18వ డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, రాజేందర్, అంజయ్య గౌడ్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మెట్టు దామోదర్ రెడ్డి తల్లి దశదినకర్మ పాల్గొన్న టిడిపి నాయకులు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
: ఇబ్రహీంపట్నం నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు మెట్టు దామోదర్ రెడ్డి మాతృమూర్తి దశదినకర్మ ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో కల్వకోలు ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న టిడిపి నాయకులు, గ్రామస్తులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం, భువనగిరి నియోజకవర్గాల పరిశీలకులు గుమ్మడి అంజిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు పోలను వేణుగోపాల్ రెడ్డి, భువనగిరి అసెంబ్లీ నాయకులు నవీన్ కుమార్, అంజన్ గౌడ్, ఆదిభట్ల మున్సిపల్ కార్యదర్శి పరమటి బాలరాజ్, బోసికొండ వెంకటేష్, సీనియర్ జర్నలిస్టులు సురమోని సత్యనారాయణ, హనుమంతు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పదోన్నతి పొందిన తాటిపల్లి శ్రీనివాస్ గుప్తా



**కరీంనగర్, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ డివిజన్ జగిత్యాల సీఈ యూనిట్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న తాటిపల్లి శ్రీనివాస్ గుప్తా రామగుండం యూనిట్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుకు సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పదోన్నతి పొందారు. ఈరోజు ఆయన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున శాలువాతో సత్కరించి, బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు, తాటిపల్లి సతీష్ బాబు, కాంట్రాక్టర్ నారాయణస్వామి, రామచంద్రరావు, బండ అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

## కనబడుట లేదు



**దేవరకొండ ,ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
పేరు,వల్లపు శ్రీనయ్య తండ్రి వీరయ్య,వయసు,60 సంవత్సరాలు,కులం.యాదవ్.
తేదీ 05-08-2025 నాడు ఇంటి నుండి ఉదయం 10 గంటల సమయంలో బయటకు వెళ్ళి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు.గుర్తులు:- నల్ల షర్ట్ వైలెట్ లుంగీ ధరించి ఉన్నారు.
**అడ్రస్:** హనుమాన్ నగర్ దేవరకొండ.కావున పైన తెలిపిన గుర్తులతో పైన ఫోటో లో కనిపించిన విధంగా ఏ వ్యక్తి అయినా ఉన్న యెడల దేవరకొండ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ దేవరకొండ 8712670154. నెంబర్ కు తెలుపగలరు.

## ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైన కాంగ్రెస్



**రామడుగు, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ విమర్శించారు. రామడుగు మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ అనంతరం ఎంపీడీవో కార్యాలయానికి వినతిపత్రం అందజేశారు. మహిళల మహాలక్ష్మి పథకం, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య పెన్షన్, బోనస్, ఇండ్ల నిర్మాణం, ఉద్యోగాల ప్రకటన వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టులు, ఐడి కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**వంగూరు, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వంగూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టులు, ఐడి కార్డులు పంపిణీ చేశారు. అచంపేట్ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విద్యార్థుల చేతుల మీదుగా వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ మురళీ, గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ రమేష్ గౌడ్, నాయకులు శేఖర్, నరేందర్ గౌడ్, జనార్ధన్, క్యామా మల్లయ్య, హరినాథ్, యాదగిరి రావు, గాపూర్, సైదులు, మలేష్, రవి, జంగయ్య, మల్లేష్ యాదవ్, దశరథం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలు నెరవేర్చాలని డిమాండ్

### -స్థానిక సమస్యలపై నిరసన ర్యాలీలో బీజేపీ నేతలు



**కరీంనగర్, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండల బీజేపీ అధ్యక్షుడు ఎనుగుల అనిల్ విమర్శించారు. మండలంలోని పలు గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. శంకరపట్నం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, అధికారిక ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహం నుండి కరీంపేట వరకు రోడ్డు వెడల్పు, కన్నాపూర్-అర్కండ్ల వాగుపై హై లెవెల్ బ్రిడ్జి, పలు గ్రామాల బీటీ రోడ్ల మరమ్మతులు, అరుంధతి కళ్యాణమండపం పూర్తి చేయడం, వర్షాకాల పారిశుధ్య కార్యక్రమాలు, దోమల నివారణ చర్యలు వంటి అంశాలపై ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి మానకొండూరు ఎమ్మెల్యే వెంటనే స్పందించి నిధులు విడుదల చేయించాలని, లేకపోతే మండల స్థాయిలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నాయకులు దొంగల రాములు, జంగ జైపాల్, దాసారపు నరేందర్, రాసమల్ల శ్రీనివాస్, కనకం సాగర్, బిజిలి సారయ్య, పడాల వెంకటలక్ష్మి, ఇతర గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## “న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు”

### -యువజన సంఘాల హెచ్చరిక



**కడ్తాల్, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీదర్-మహేశ్వరం 765 కేవి సోలార్ హైటెన్షన్ లైన్ వ్యవస్థాపనలో అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ కడ్తాల్ మండల రైతులు సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మహా నిరసన కార్యక్రమం నిర్వహించారు. బడానాయకుల భూములను కాపాడుతూ రైతుల భూముల్లో తప్పుడు లైన్ వెంచర్లు వేస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ నిరసనకు ముఖ్య అతిథిగా క్రాంతిధల్ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ మలిదశ విద్యార్థి ఉద్యమ నాయకుడు పృథ్వీరాజ్ హాజరయ్యారు. యువజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ మాట్లాడుతూ “రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు. అవసరమైతే తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తాం” అని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పిప్పల వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ, యువజన నాయకులు రావుల కుమార్ గౌడ్, సిలివేరు మధవులు, కావలి కుమార్, క్యామ మహేష్, క్యామ రాజేష్, రైతులు జెల్ల శివకృష్ణ, గంట శ్రీనివాస్, మలే కార్తీక్ గౌడ్, కందికంటి లావణ్య, కందికంటి కేశవులు గౌడ్, గూద రాములు యాదవ్, గూద పర్వత్ కుమార్ యాదవ్, గూద రాజేందర్ యాదవ్, గూడూరు పెంటారెడ్డి, జంబుల అభిషేక్ రెడ్డి, కందికంటి శ్రీరాములు గౌడ్, గోరేటి కృష్ణ యాదవ్, మూడ గణేష్ ముదిరాజ్, మూడ నరేష్ ముదిరాజ్, క్యాతిక కేశవులు యాదవ్, క్యాతిక కృష్ణ యాదవ్, కంటేకర్ సాయి, చేగూరి మహేష్, వరికుప్పల శేఖర్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సంఘీభావం తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి రవాణా మౌలిక సదుపాయాలే ఆధారం

### -ఎమ్మెల్యే విజయరమణ



**సుల్తానాబాద్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కదంబాపూర్ గ్రామంలోని రాజీవ్ నగర్ నుండి కాల్వ శ్రీరాంపూర్ రహదారి వరకు రూ. 1.50 కోట్ల సీఆర్ఆర్ నిధులతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయరమణ రావు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రవాణా సదుపాయాలు కీలకమని ఆయన పేర్కొన్నారు. గ్రామాల అనుసంధానంతో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నెలరోజుల్లోగా రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, వివేకానంద విగ్రహం నుండి కనుకుల చౌరస్తా వరకు మరో బీటీ రోడ్డు ప్రతిపాదనను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలక సతీష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగునీటి సమస్యలపై కలెక్టర్ కు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వినతి



**నల్లగొండ ,ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నకరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో సాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. సాగర్ ప్రాజెక్టు నిండి ఉన్నప్పటికీ, ఏఎమ్మార్పీ ద్వారా నియోజకవర్గంలోని చెరువులకు నీరు చేరడం లేదని తెలిపారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే చెరువులను నింపి సాగునీటి సమస్యలను పరిష్కరించాలని ఆయన కలెక్టర్ ను కోరారు.

## ఐదు నెలలుగా కమీషన్ లేక రేషన్ డీలర్ల ఆవేదన

**హుస్నాబాద్, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రేషన్ డీలర్లకు ఐదు నెలలుగా కమీషన్ విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేయడంతో గదులు అద్దెకు తీసుకోవాల్సి రావడం, అదనపు సిబ్బంది నియామకం వంటి ఖర్చులు పెరిగాయని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర, కేంద్ర కమీషన్ వ్యవస్థలో మార్పుల వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్‌పై
# కాంగ్రెస్ నేతల నిరసన
### కడ్తాల్‌లో మోదీ దిష్టిబొమ్మ దగ్ధం



**కడ్తాల్, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఓటు చోరీపై 'ఇండియా కూటమి' నిర్వహించిన 'సంసద్ టూ ఈసీ' ర్యాలీలో రాహుల్ గాంధీ, ప్రియాంక, మల్లికార్జున తదితరులను అరెస్ట్ చేసిన ఘటనపై కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని మండిపడి, కడ్తాల్ మండల కేంద్రంలో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, డీసీసీ ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా మాట్లాడుతూ"రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య రక్షకుడు. ఆయన ప్రశ్నించినందుకే అరెస్ట్ చేయడం దుర్మార్గం" అని విమర్శించారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఎన్నికలలో దొంగ ఓట్లపై ప్రశ్నించారని, ఈసీ వెబ్‌సైట్లు బంద్ చేయడం ప్రజాస్వామ్య ఉల్లంఘన అని నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, బాలరాజ్, కందికంటి యాదయ్య గౌడ్, రామకృష్ణ, శేఖర్ గౌడ్, జహంగీర్ అలీ, రామచందర్ నాయక్, మాజీ సర్పంచ్ రాము నాయక్, మల్లేష్, తులసిరాం, శ్రీశైలం, మాదారం రాజు, కేశని వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న టి. రమేష్
### హ్యూమన్ రైట్స్ కమిటీ ఆధ్వర్యంలో పురస్కారం ప్రదానం



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాల కార్యక్రమంలో బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు కుత్బుల్లాపూర్ జర్నలిస్టు టి. రమేష్‌కు లభించింది. ఆదివారం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో మానేపల్లి జ్యువెలర్స్ అధినేత మానేపల్లి రామారావు, తెలంగాణ ఆర్య వైశ్య ఫెడరేషన్ ఛైర్మన్ కల్వ సుజాత తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గత 30 సంవత్సరాలుగా ప్రజాసమస్యలపై, జర్నలిస్టుల హక్కులపై పోరాటం చేస్తూ సేవలందించిన టి. రమేష్ ఈ అవార్డుకు ఎంపికయ్యారు. నాటి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రారంభమైన ఆయన జర్నలిజం ప్రయాణం ప్రస్తుతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, హేమలత సురేష్ రెడ్డి, రావుల శేషగిరి, జీడీమెట్ల సీఐ జి. మల్లేష్ తదితరులు టి. రమేష్‌ను అభినందించారు.

# తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి




**నల్లగొండ ,ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పార్లమెంటులో దీనికి సంబంధించిన చట్టం చేయాలని కోరుతూ నల్లగొండలోని డీఈఓ ఆఫీసు ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు ప్రదర్శించారు అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి నశించాలని, పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదించాలని, తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ పార్లమెంటు ఆమోదం తెలపాలని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సయ్యద్ హాసన్, జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ముందే దివ్యాంగుడిని ఈడ్చుకెళ్లిన కానిస్టేబుల్



**జగిత్యాల, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కలెక్టరేట్ ప్రజావాణి వేదికపై పోలీసుల అత్యుత్సాహం కలకలం రేపింది. మల్లాపూర్ మండలం ముత్యంపేటకు చెందిన దివ్యాంగుడు రాజ గంగారాం తన ఇంటి సమస్య పరిష్కారం కోసం కలెక్టర్‌ను కలవడానికి వచ్చాడు. అదే సమయంలో కలెక్టర్ వస్తున్నాడని చెప్పి, అక్కడున్న కానిస్టేబుల్ అతన్ని బలవంతంగా ఈడ్చుకెళ్లాడు.
ఈ దృశ్యాన్ని ప్రత్యక్షంగా చూశిన కలెక్టర్ సత్య ప్రసాద్ స్పందించకుండా వెళ్లిపోయినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పౌర హక్కుల పరిరక్షణపై ప్రశ్నలు తలెత్తిస్తున్న ఈ ఘటనపై అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

### ఆగస్టు 13తో రైతు భీమా గడువు ముగింపు



**హుస్నాబాద్, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
2025 జూన్ 5వ తేదీ నాటికి భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న 18-59 ఏళ్ల రైతులు రైతు భీమాకు అర్హులని రామవరం ఏఈవో శ్రీలత తెలిపారు. ఆధార్, పాస్‌బుక్, నామిని వివరాలతో ఆగస్టు 13లోగా దరఖాస్తు చేయాలని సూచించారు. మరణించిన రైతు కుటుంబానికి 5 లక్షల భీమా సొమ్ము అందేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు.



# పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

లక్ష్యం
సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

మిషన్
- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness


# స్మశానవాటికల పనులపై ప్రజావాణిలో ఫిర్యాదు
### -డిప్యూటీ కమిషనర్‌కు వినతి, తక్షణ చర్యలకు హామీ



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గాజులరామారం సర్కిల్ పరిధిలోని ప్రజావాణి కార్యక్రమంలో 129 సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ హిందూ స్మశానవాటిక (కళావతి నగర్), ముస్లిం స్మశానవాటిక (మార్కండేయ నగర్) పనులు అసంపూర్తిగా నిలిచిపోయిన విషయంపై డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం డిప్యూటీ ఇంజనీర్ విశాలాక్షిని కలిసి, వసతుల లేకపోవడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. దీనిపై స్పందించిన డీఈ, స్మశానవాటికలను సమీక్షించి అవసరమైన వసతులు ఏర్పాటు చేయడంతో పాటు పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ముకుంద రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి
### -అధికారులు పర్యవేక్షణకు కట్టుబడి ఉండాలి: ఎమ్మెల్యే విజయరమణ



**ఎలిగేడు, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దపల్లి నియోజకవర్గంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై శివపల్లి గ్రామంలోని తన నివాసంలో హౌసింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు. లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలు ప్రారంభించి పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాల్లో అవినీతికి తావు లేకుండా పకడ్బందీగా పనులు సాగాలన్నారు. అధికారులంతా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి, లబ్ధిదారులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో హౌసింగ్ శాఖ పీడీ రాజేశ్వర్, డీఈలు, ఏఈలు, ఎంపీడీవోలు దివ్యదర్శన్, శ్రీనివాస్, పద్మజ, పూర్ణచందర్, తిరుపతి, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# నగునూరులో విద్యార్థులకు నులిపురుగుల మాత్రల పంపిణీ
### -వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**కరీంనగర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నగునూరులో విద్యార్థులకు ఆల్బెండజోల్ (నులిపురుగుల) మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అన్నమనేని తిరుపతి రావు విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ"సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. కలుషిత ఆహారాన్ని, నీటిని నివారించాలి. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యుల సలహా తీసుకోవాలి. పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు" అని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోనాల మదన్, వి. సంజీవ చారి, పల్నాటి శ్రీనివాస్, చందనపు ప్రభాకర్, చక్రవర్తుల గోపాల చారి, తదితరులు పాల్గొన్నారు. క్లస్టర్ ఏఎన్ఎం మణియమ్మ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి సిబ్బంది కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ఈహెచ్ఎస్ అవసరం
### - టీఎన్జీవోలు



**కరీంనగర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ సుడా కార్యాలయంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్ కుమార్‌లను సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉద్యోగుల సమస్యలు, ముఖ్యంగా పదవీ విరమణ బెనిఫిట్స్ ఆలస్యం, వైద్య బిల్లుల చెల్లింపుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు కాంట్రిబ్యూషన్ ఆధారిత ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) తక్షణం అమలవ్వాల్సిన అవసరం ఉందని సంఘం సూచించింది. నగదు రహిత వైద్యం ద్వారా ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కలుగుతుందని తెలిపారు. ఈహెచ్ఎస్‌పై త్వరలోనే తీపికబురు ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ బలం అని, ఆరోగ్య భద్రత బలోపేతం కావడం ద్వారా కుటుంబాల భద్రత పెరుగుతుందని టీఎన్జీవోలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా, కేంద్ర సంఘాల నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చింతకుంట బాలికల గురుకులలో మంత్రి ఆకస్మిక తనిఖీ

### నాణ్యతలేని బియ్యం సరఫరాపై ఆగ్రహం



**కరీంనగర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చింతకుంట బాలికల గవర్నమెంట్ గురుకుల పాఠశాలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి, నాణ్యతలేని దొడ్డుబియ్యం సరఫరాపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు, మంత్రి కరీంనగర్ డీ.ఎస్.ఓ.తో ఫోన్‌లో మాట్లాడి తక్షణమే బియ్యం మార్పు చేయాలని ఆదేశించారు. అనంతరం సివిల్ సప్లై కమిషనర్‌కు డీ.ఎస్.ఓపై చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, మెస్ అభివృద్ధి, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది నియామకం, అదనపు వాటర్ ప్లాంట్, స్టీల్ వంట పాత్రలు, ప్రహరీ నిర్మాణం, ఎలక్ట్రిసియన్ నియామకం, బాస్కెట్ బాల్ కోర్టు అభివృద్ధి వంటి అంశాలపై చర్యలకు హామీ ఇచ్చారు. “ఎస్సి విద్యార్థుల సంక్షేమంపై రాజీపడే ప్రసక్తే లేదు. సీఎం దృష్టి, సంకల్పం స్పష్టంగా ఉంది” అని మంత్రి పేర్కొన్నారు.

## నులిపురుగుల నివారణ దినోత్సవంలో పాల్గొన్న మంత్రి




**ధర్మపురి, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ధర్మపురి పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా వైద్య అధికారులతో కలిసి విద్యార్థులకు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, “చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల నులిపురుగుల వ్యాధులను నివారించవచ్చు” అని తెలిపారు. ప్రతి ఇంట్లో, పాఠశాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, టీకాలు సకాలంలో వేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యంతో పాటు మానసిక అభివృద్ధికి పరిశుభ్రత అవసరమని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యలో మెరుగైన ఫలితాలు సాధించగలమని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**యాచారం, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని యాచారం మండలం మేడిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పిల్లల్లో నులిపురుగుల వల్ల పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలు తలెత్తుతాయని, వాటిని నివారించేందుకు ఈ మాత్రలు ఎంతో ఉపయోగపడతాయని వైద్యులు తెలిపారు. పల్లె వెలుగు వైద్యురాలు యశోద, ఏఎన్‌ఎం జయమ్మ, అంగన్‌వాడీ టీచర్ రాజ్యలక్ష్మి పిల్లలకు మాత్రలు వేసి అవగాహన కల్పించారు. 1-19 ఏళ్ల వయస్సు గల పిల్లలందరికీ ఈ మాత్రలు ఉచితంగా అందించనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, పీఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రొద్దుటూరు రవీందర్ గుప్త, మహిళలు, బాలింతలు పాల్గొన్నారు.

## 3 కోట్లతో మల్టీపర్పస్ భవన ప్రారంభం



**కరీంనగర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అచ్చంపేట మండల కేంద్రంలో 3 కోట్ల టీయూఎఫ్ఐడి నిధులతో నిర్మించిన మల్టీపర్పస్ భవనాన్ని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ భవనం స్థానికులకు సామాజిక, సాంస్కృతిక, అభివృద్ధి కార్యక్రమాలకు వేదికగా ఉపయోగపడుతుందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనుల్లో ప్రజల

## భాగస్వామ్యం అవసరం

### ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తిమ్మాపూర్ మండలంలోని బాలయ్యపల్లిలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం పరిశీలించారు. అనంతరం గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అభివృద్ధి పనుల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములైనప్పుడే శీఘ్రంగా ఫలితాలు కనిపిస్తాయని, పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి అందరూ కలిసిపనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు బండారి రమేశ్, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, గోదారి చిట్టిబాబు, పెంట వినోద్ కుమార్, కాసర్ల సంపత్, రొడ్డ సాగర్ తదితరులు పాల్గొన్నారు.


## నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరి: ఎమ్మెల్యే కసిరెడ్డి




**ఆమనగల్లు, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
1 నుంచి 19 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నులిపురుగుల వల్ల శారీరక ఎదుగుదల మందగించడం, వ్యాధినిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. పాఠశాలకు కాంపౌండ్ వాల్, బస్టాప్ ఏర్పాటు కోసం ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు పట్టణానికి చెందిన అమరేందర్ రెడ్డికి ఎల్వోసీ కింద మంజూరైన రూ.2.5 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఠాగూర్ బాలాజీ సింగ్, వస్పుల జంగయ్య, యాట నర్సింహ్మా, గుర్రం కేశవులు, మెకానిక్ బాబా, శంకర్ నాయక్, వైద్యులు మైమునా బేగం, మంజుల, తిరుపతి రెడ్డి, పద్మజ్యోతి, జగన్, విజయ్ నాయక్, పెద్ద మైసయ్య, ప్రసాద్, ఫరీద్, ఖాధర్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్ట్ ను నిరసిస్తూ షేక్ పేట్ లో నిరసన

### - పాల్గొన్న ఏఐసీసీ ఇంచార్జ్ విశ్వనాథ్, ఎమ్మెల్యే శ్రీ గణేష్...




**షేక్ పేట్, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎన్నికల కమిషన్ ఓట్ల చోరి పై ధ్వజ మెత్తిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ షేక్పేట్ డివిజన్ లో నిరసన కార్యక్రమం జరిగింది. డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డి.సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి ఇన్చార్జ్ విశ్వనాథ్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరైన ఈ కార్యక్రమంలో డివిజన్ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ ఇన్చార్జి విశ్వనాథ్ మాట్లాడుతూ దొంగ ఓట్ల బాగోతాన్ని బయటికి తీసినందుకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని కేంద్రాన్ని నిలదీశారు. భాజపా సర్కార్ తో ఎన్నికల కమిషన్ ను మిలాఖత్ అయిన దానికి ఇంతకంటే రుజువు ఏమి కావాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డి సత్యనారాయణ తో పాటు అప్రోచ్, జ్యోతి, యోజన విభాగం అధ్యక్షుడు రఘు, బాలు, మక్బూల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే పర్యటన



**ఇబ్రహింపట్నం,ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్**
నేడు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి 12వ తేది మంగళవారం రోజు పర్యటన కార్యక్రమాలు. ఉదయం 10:00”గం లకు కోహెడ లో వరి ధాన్యం గోడౌన్ల ప్రారంభం. 11:00 గం”యాచారం మండలం మాల్ గ్రామం లో నూతన సహకార బ్యాంకు ప్రారంభం. 12:00 గం” లకు యాచారం మండల కేంద్రంలో సాయి శరణం గార్డెన్స్ లో నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం. 1:00 గం” నక్కర్త మేడి పల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు. 2:00 గం “నానక్ నగర్ గ్రామంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు.. ఎమ్మెల్యే పర్యటనను కాంగ్రెస్ నాయకులు పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని క్యాంప్ కార్యాలయ సిబ్బంది కోరారు.

## రాగన్న దర్వాజా పోచమ్మ బోనాలు

### - పలారం బండి మహోత్సవంలో ఎమ్మెల్యే నాయిని ప్రత్యేక పూజలు



**వరంగల్ పశ్చిమ, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రసిద్ధ రాగన్న దర్వాజా పోచమ్మ బోనాలు, పలారం బండి మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వారి అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతిరూపమైన బోనాల పండుగ ప్రజలకు సుఖశాంతులు, ఐశ్వర్యం కలిగించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఆలయాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వ ఆధ్వర్యంలో వేగంగా కొనసాగుతోందని తెలిపారు.పలారం బండి ఊరేగింపు ఐకమత్యం, ఆధ్యాత్మికతతో కూడిన వాతావరణంలో విజయవంతంగా పూర్తవ్వాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, పార్టీ నాయకులు, భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణలో మంత్రి వివేక్, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, రాజేష్ రెడ్డి



**బల్మూర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బల్మూర్ మండలంలోని కొండనాగుల గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ నేతలు, దళిత ఉద్యమ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## యువజన కాంగ్రెస్ నేత జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి, బాలాజీ సింగ్




**వెల్దండ, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భరత్ గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భరత్ గౌడ్‌ను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు ఠాగూర్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ సీనియర్ నేత సంజీవ్ కుమార్ యాదవ్, మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ జయప్రకాష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ/ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయుల రిజర్వేషన్ ఫలాలను జిఓ 2 ద్వారా లాక్కుంటున్న ప్రభుత్వాలు..

**ఎస్సీ/ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి దోషం ధ్వజం...**



**హైదరాబాద్, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ (టిజి టిటిఎఫ్), ఎన్.యాదగిరి (బిటిఎఫ్), వి.సురేష్ (టీఈజిఏ) ఎస్.హరి కిషన్ (టిటిఏ), డాక్టర్ బాబూరావు (ఎస్సీ, ఎస్టీ డాక్టర్ అసోసియేషన్), తులసీదాస్ గైక్వాడ్ (ఎస్సీ, ఎస్టీ సెక్రెట్రియేట్ సంఘం) వాసం నాగేశ్వరరావు (ఎటిఎఫ్) డాక్టర్.నరసింహ, బబిత కుమారి (పీటీఏ) మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పదోన్నతులలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయుల పదోన్నతుల్లో ఎడెక్వేసీ లెక్కింపులో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి జనరల్ రోస్టర్ లో వెళ్లిపోయిన ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఖ్యను ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్ కింద లెక్కించ కూడదు. కానీ రిజర్వేషన్ రోస్టర్ కింద లెక్కించి కళ్ళ ముందు ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ ఫలాలను రెండు దశాబ్దాలు గా అందకుండా ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని ఆరోపించారు. జిఓ 2 ద్వారా జనరల్ రోస్టర్ లో ఉన్న ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులను రిజర్వేషన్ రోస్టర్ లో లెక్కించి రెండు దశబ్దాలుగా వందల మందికి పదోన్నతులు రాకుండా ప్రభుత్వాలు మోసం చేస్తు వస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల పట్ల చట్టశుద్ధి ఉంటే జనరల్ రోస్టర్ ఉన్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులను ఎడెక్వేసీ కింద లెక్కించకూడదని, రిజర్వేషన్ రోస్టర్ లోనే ఎడక్వసీని చూసి ఎవరి వాటా వారికి ఇవ్వాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ పదోన్నతులలో కన్సిక్వాన్షియల్ సీనియారిటీ ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ చట్టాలకు ఆర్టికల్ 14,15,16 ఇంద్ర సహాని కేస్ తో ముడిపెట్టి ఏజెన్సీ గిరిజన హక్కులు లాక్కోవద్దని అన్నారు. ఏజెన్సీ చట్టాలకు లోబడి ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16న మరో మారు కూర్చొని జిఓ 2 సవరణ కోసం ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దామోదర్, అజ్మీరా వీరు నాయక్, రవీందర్, కృష్ణ మహారాజ్, ప్రేమకుమార్, రవీందర్ నాయక్, జాకబ్, విష్ణుమూర్తి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పనిసరిగా నీటి సంరక్షణ, చెట్ల పెంపకం చేపట్టాలి

**ప్రభుత్వానికి ఈపీడీసీ విజ్ఞప్తి**



**హైదరాబాద్,ఆగస్టు11(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణలోని నీటి సంక్షోభం, పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్డెవలప్మెంట్ కౌన్సిల్ ఈపీడీసీ సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు, ఈపీడీసీ జాతీయ సలహాదారు డాక్టర్ లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మరియు చైర్మన్ రంగయ్య ఆదివారం ఒక పత్రిక విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఉత్తర్వు జారీ చేసి, యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రవ్యాప్తంగా నీటి సంరక్షణ, వర్షపు నీటి సంగ్రహణ, మరియు చెట్ల పెంపకాన్ని తప్పనిసరి చేయాలని కోరారు. ప్రతి ఇల్లు, అపార్ట్‌మెంట్, విల్లా లేదా కాళీ స్థలంలో పడే వర్షపు నీటిని బయటకు వెళ్లకుండా, అక్కడే సేకరించి నిల్వ చేయాలి. కొత్తగా నిర్మించే భవనాల్లో వర్షపు నీటి సంగ్రహణ మరియు రీచార్జ్ పిట్స్ డిజైన్‌లో తప్పనిసరిగా ఉండాలి. ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లో పెద్ద ఎత్తున చెట్ల పెంపకం కార్యక్రమాలను చేపట్టాలి. నాటిన చెట్ల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి. అన్ని ఇళ్లు, భవనాల్లో వర్షపు నీటి సంగ్రహణ పిట్స్ ఉండాలి. దీనిని జిహెచ్ఎంసి మరియు ఇతర మున్సిపల్ సంస్థలు తనిఖీ చేసి, సర్టిఫై చేయాలి. ఈ నిబంధనలు పాటించని వారిపై జరిమానాలు విధించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. వాటర్ వర్క్స్, ఇరిగేషన్, జిహెచ్ఎంసి, అర్బన్ ఫారెస్ట్రీ, మరియు కాలుష్య నియంత్రణ మండలి వంటి ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేసి ఈ చర్యలను కచ్చితంగా అమలు చేయాలని ఈపీడీసీ కోరింది. హైదరాబాద్ ఎదుర్కొంటున్న నీటి సంక్షోభం అత్యవసర సమస్య. మన నగరంపై పడే ప్రతి వర్షపు చుక్క మన భవిష్యత్తుకు ఆధారం. దానిని మనం నిల్వ చేసి సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వం కఠినమైన ఆదేశాలు ఇవ్వడంతో పాటు, ప్రజలు కూడా తమ బాధ్యతను గుర్తించాలి. అందరూ కలిసి పనిచేస్తే, హైదరాబాద్ నీటి సంరక్షణలో ఒక ఆదర్శ నగరంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు.

# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



**కరీంనగర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విద్యార్థులు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, 1 నుంచి 19 ఏళ్ల వయస్సు కలిగిన వారందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా వేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సుభాష్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడిల్లో పిల్లలకు ఈ మాత్రలు వేసేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఏవైనా కారణాల వల్ల ఎవరు తప్పిపోతే, మళ్లీ నిర్వహించే కార్యక్రమంలో వారికి తప్పనిసరిగా మాత్రలు వేయాలని సూచించారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో ఎదుగుదల లోపించడం, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి సమస్యలు తలెత్తుతాయని, వాటిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతి ఏడాది ఫిబ్రవరి, ఆగస్టు నెలల్లో మాత్రలు పంపిణీ చేస్తోందని తెలిపారు. ఈ మాత్రలు పూర్తిగా సురక్షితమని, ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని భరోసా ఇచ్చారు. విద్యార్థులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని, భోజనం ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, పండ్లు, కూరగాయలు నీటితో కడగాలని, తల్లిదండ్రులకు కూడా ఈ విషయంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఇతర అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఇంటర్నల్స్‌పై వెనక్కి తగ్గిన తెలంగాణ ప్రభుత్వం

**ఒకే దేశం - ఒకే విద్యావిధానం అవసరమని గంగవరం రామకృష్ణారెడ్డి**



**వనపర్తి, ఆగస్టు 11: (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పదో తరగతి పరీక్షల్లో ఇంటర్నల్ మార్కులు రద్దు చేసే నిర్ణయం నుంచి తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఈ మేరకు విద్యాశాఖ జారీ చేసిన జీ.ఓ ప్రకారం, 80 శాతం ఎక్స్‌టర్నల్, 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానం యథాతథంగా కొనసాగనుంది. ఈసారి నుంచి 100 మార్కులకే ప్రశ్నాపత్రం రూపొందించాలన్న ఆలోచనపై నిపుణులతో చర్చించిన ప్రభుత్వం, భిన్నాభిప్రాయాలు రావడంతో పాత విధానాన్నే కొనసాగించేందుకు మొగ్గు చూపింది.అయితే, ఈ మార్పుల చర్చలో అసలు సమస్య పరిష్కారం కాలేదని గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు. దేశంలో విద్యా విధానం అసమానంగా ఉండటం పేద-ధనిక మధ్య దూరాన్ని పెంచుతోందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ, నవోదయ, గురుకుల, సైనిక్ వంటి విభిన్న సిలబస్‌లు, వసతుల్లో తేడా ఉన్నప్పటికీ, పరీక్ష మాత్రం అందరికీ ఒకే విధంగా ఉండటం అన్యాయమని వ్యాఖ్యానించారు.“అసమాన వనరులు, భిన్న ప్రమాణాల మధ్య సమాన పోటీ సాధ్యం కాదు. విద్యాసమానత్వం కోసం దేశవ్యాప్తంగా ఒకే పాఠ్యాంశం, ఒకే ప్రమాణాలు ఉండాలి. ఒకే దేశం ఒకే పాఠశాల - ఒకే విద్యా విధానం అమలు చేస్తేనే విద్యా న్యాయం సాధ్యమవుతుంది” అని ఆయన డిమాండ్ చేశారు.

# కారుపాకులపల్లి పాఠశాలలో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



**కరీంనగర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రామడుగు మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కారుపాకులపల్లిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఊకంటి విజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. టాయిలెట్‌కు వెళ్లిన తర్వాత, భోజనం ముందు చేతులు సబ్బుతో కడుక్కోవాలని, గోర్లు కత్తిరించుకోవాలని, మట్టి తగిలినప్పుడు చేతులు శుభ్రంగా కడగాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకట్రావుపల్లిలో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



**రామడుగు, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రాథమికోన్నత పాఠశాల వెంకట్రావుపల్లిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీమతి జ్యోతిర్మయి మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని సూచించారు. గోర్లు చిన్నవిగా, శుభ్రంగా ఉంచుకోవాలని, భోజనం ముందు చేతులు కడుక్కోవాలని, కూరగాయలు, పండ్లు శుభ్రంగా కడగాలని, ఆహార పదార్థాలపై మూతలు పెట్టాలని వివరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు షామ దత్తు గీత, శ్రీలత, కరుణాకర్, ఆంజనేయులు, రవీందర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోతి రాంపూర్ ఆర్యవైశ్య సంఘానికి నూతన కమిటీ



**కరీంనగర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కోతి రాంపూర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం నూతన కమిటీని శనివారం కొండ సత్యలక్ష్మి గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షునిగా న్యాయవాది బండ శివకుమార్, అధ్యక్షునిగా యాద కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా అయిత యోగేంద్ర ప్రసాద్, కోశాధికారిగా కట్కూరు రవీందర్ ఎంపికయ్యారు. త్వరలో పూర్తి కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామని అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.సమావేశంలో సుమారు 60 మంది సభ్యులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ డ్యాం నాలుగు గేట్ల ద్వారా నీటి విడుదల



**నాగార్జునసాగర్ ,ఆగస్టు11 (నీలగిరి ఎక్స్ ప్రెస్).** నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్వల్పంగా వరద నీరు వచ్చి చేరుతుంది,సోమవారం సాయంత్రానికి ప్రాజెక్టు నాలుగు క్రస్ట్ గేట్ల ద్వారా 32108,నీటిని విడదాలచేస్తున్నారు, ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 65800,క్యూసెక్కుల నీరు కొనసాగుతుండగా,ఔట్‌ఫ్లో 76252, క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతుంది ప్రాజెక్టు 4 క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేరా ఎత్తి నీరు దిగువకు విడుదలవుతుంది ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,సోమవారం సాయంత్రానికి నీటిమట్టం 589.30 అడుగులు కొనసాగుతుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 309.9534,టీఎంసీలుగా ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 7086,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 6173,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 28785,క్యూసెక్కులు ఎస్-ఎల్‌బీసీ ద్వారా1,800క్యూసెక్కులు ,ల్ఎల్సీ నుంచి 300 క్యూసెక్కులు ప్రాజెక్టు డైరెక్టుగా 60893,క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

# రైతుల బలోపేతానికి సోలార్ విద్యుత్ ప్లాంట్, గోదాముల నిర్మాణం

మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రైతుల సంక్షేమం, అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డా. దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని మండలంలోని చిల్లపల్లి గ్రామంలో 7 కోట్లతో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మిస్తున్న రెండు గోదాములకు, గుంజపడుగు గ్రామంలో 2.90 కోట్లతో పీఎం కుసుమ్ పథకం ద్వారా ఏర్పాటు చేయనున్న సోలార్ విద్యుత్ ప్లాంట్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో 1 మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను 4 నెలల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గ్రీన్ ఎనర్జీ పాలసీ కింద నంది మేడారం, కాల్వ శ్రీరాంపూర్, అప్పన్నపేట, మంథని ప్రాంతాల్లో 1 మెగావాట్ చొప్పున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వివరించారు. రైతులకు 500 బోనస్, 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిసిబి చైర్మన్ రవీందర్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ గౌడ్, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వెంకన్న, ఆర్‌డిఓ సురేష్, తహసీల్దార్, ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# యూరియా సమస్యపై మంత్రి లక్ష్మణ్ కుమార్ సమీక్ష




**జగిత్యాల, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లాలో యూరియా సరఫరా సమస్యపై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్‌తో పాటు వ్యవసాయ శాఖ, సహకార సంఘ, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు. రైతులకు యూరియా అందుబాటులో లేకపోవడం నేపథ్యంలో సమస్యను సమీక్షిస్తూ పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గత ఏడాది ఆగస్టు వరకు జిల్లాలో 23,300 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందించామని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకు 21,000 మెట్రిక్ టన్నుల యూరియా సొసైటీల ద్వారా పంపిణీ చేసినట్టు వెల్లడించారు. ప్రస్తుతం 2,000 మెట్రిక్ టన్నుల యూరియా గోదాముల్లో నిల్వగా ఉందని పేర్కొన్నారు. యూరియా కొరతపై కేంద్ర మంత్రులతో చర్చించినట్టు మంత్రి తెలిపారు. చైనా నుంచి ముడి సరుకు దిగుమతిలో ఆలస్యం కావడం వల్ల ఈ సమస్య తలెత్తిందని కేంద్ర మంత్రులు వివరించారని చెప్పారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకునే బాధ్యత ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. యూరియా కొరతపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికి సరిపడ యూరియాను అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.


# యూరియా కొరతపై రైతుల రోడ్డుపై నిరసన

హుజురాబాద్ వీణవంకలో బైఠాయించిన రైతులు



**కరీంనగర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండల కేంద్రంలో యూరియా ఎరువు సరఫరా లోపంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ)లో అవసరమైనంత యూరియా ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం కరీంనగర్–జమ్మికుంట ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ, "యూరియా కొరత లేదంటూ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోంది. వాస్తవానికి మాకు అవసరమైన ఎరువు అందడం లేదు" అని ఆరోపించారు. వెంటనే సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారం



**కరీంనగర్, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ అశ్విని వాకాడే తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో 231 ఫిర్యాదులు స్వీకరించారు. వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఏటీసీ శిక్షణ సంస్థల పోస్టర్లను ఆవిష్కరించారు. డీఆర్డీవో వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ పాల్గొన్నారు.

# పీసీఓడి, రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రజనీ ఫెర్టిలిటీ సెంటర్ ఆధ్వర్యంలో చర్చా కార్యక్రమం

**కరీంనగర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో హెల్త్ క్లబ్, మహిళా సాధికారత విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పీసీఓడి మరియు రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన చర్చా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ రాజి రెడ్డి, మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ రజనీ దేవి, కోఆర్డినేటర్ డాక్టర్ కల్పన, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ నజియా రెహమాన్ తదితరులు అధ్యక్షత వహించారు. అతిథి వక్తగా రజనీ ఫెర్టిలిటీ సెంటర్ వ్యవస్థాపకురాలు, రెనీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రజనీ ప్రియదర్శిని పాల్గొని పీసీఓడి (పాలిసిస్టిక్ ఓవేరియన్ డిసీజ్) లక్షణాలు, కారణాలు, నివారణ చర్యలపై అంతర్దృష్టితో కూడిన సెషన్‌ను అందించారు. జీవనశైలి మార్పులు, సమతుల్య ఆహారం, శారీరక శ్రమ, ఒత్తిడి నిర్వహణ వంటి అంశాలు పీసీఓడి నియంత్రణలో కీలకమని ఆమె వివరించారు. ఋతుక్రమ పరిశుభ్రతపై మాట్లాడుతూ, శానిటరీ ఉత్పత్తుల సకాలంలో మార్పు, శుభ్రత పాటించడం, శ్వాసక్రియకు అనుకూలమైన దుస్తులు ధరించడం, సింథటిక్ పదార్థాల వాడకాన్ని తగ్గించడం వంటి ఆచరణాత్మక సూచనలు ఆమె ఇచ్చారు. ఆహారం మరియు రుతు ఆరోగ్యం మధ్య సంబంధాన్ని వివరిస్తూ, జంక్ ఫుడ్, అధిక చక్కెర పదార్థాలను నివారించి తాజా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, నీటి సేవనాన్ని ప్రోత్సహించారు. విశ్రాంతి, క్రమం తప్పకుండా వైద్య తనిఖీల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రశ్నోత్తరాల సెషన్‌లో భాగస్వామ్యం అయ్యారు. మహిళల పునరుత్పత్తి ఆరోగ్యం పై అవగాహన పెంచడంలో డాక్టర్ రజనీ చేసిన కృషిని అభినందిస్తూ కార్యక్రమం ముగిసింది.

# ఇంటర్నల్ మార్పులు ఉంటేనే విద్యార్థులకు ప్రయోజనం

–కాళం నారాయణరెడ్డి



**నల్లగొండ, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పదో తరగతి పరీక్షల్లో ఇంటర్నల్ మార్కులు ఎత్తేయాలన్న నిర్ణయంపై తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. 80శాతం ఎక్స్ టర్నల్, 20 శాతం ఇంటర్నల్ మార్కుల విధానాన్ని కొనసాగిస్తామని విద్యాశాఖ GO జారీ చేసింది. కాగా ఈసారి నుంచి ఇంటర్నల్స్ ఎత్తివేసి 100 మార్కులకు ప్రశ్నపత్రం రూపొందించాలని ప్రభుత్వం భావించింది. సాధ్యాసాధ్యాలపై నిపుణులతో చర్చించింది. భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.

PRTU -TS **జిల్లా అధ్యక్షులు కాళం నారాయణరెడ్డి**
ఇంటర్నల్ మార్పులు తొలగించి పూర్తిగా 100 మార్కులు పరీక్షలు నిర్వహించే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయము ఇంటర్నల్ ఉంటేనే బాగుందా లేకుంటే బాగుండు అన్న చర్చ నడిచిందని ఇంటర్నల్ మార్కులు పెట్టిన ఉద్దేశం ఏమిటంటే పిల్లలకు పూర్తిగా వ్రాత పరీక్ష కాకుండా ఓవరాల్ డెవలప్మెంట్ వెలికితీయడానికి ఏర్పాటు చేసింది ఇంటర్నల్ అసెస్మెంట్ అని దీనిని నాలుగు అంశాలపై 20 మార్కులు ఇవి ఉపాధ్యాయుల ఇవ్వనుండటంతో విద్యార్థులకు భయం ఉండి ప్రాజెక్టులు చేయటంలో ఆసక్తి చూపేవారని దాని ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మ శక్తి పెరుగుతుందని ఇంటర్నెట్ మార్కులు ఉంటేనే ఉపాధ్యాయులకు విద్యార్థులకు మంచిదని ఈ పద్ధతి ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయులకు పనిభారం పెరిగినప్పటికీ విద్యార్థులు రకరకాల ఆలోచనలతో ఆరు సబ్జెక్టులలో రాయటం కష్టమైనప్పటికీ ఉపాధ్యాయులను వీటి మూల్యాంకనం చేసి 20 మార్కులు జోడించే వారిని తెలిపారు ఇంటర్నల్ మార్బ్ ఉంటేనే విద్యార్థులకు ప్రయోజనం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పకడ్బందీ ప్రణాళికతో కరీంనగర్ అభివృద్ధి

మానేరు రివర్ ఫ్రంట్ పనులు త్వరలో పూర్తి చేస్తాం: మంత్రి శ్రీధర్ బాబు



**కరీంనగర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన సుడా వాణిజ్య భవన సముదాయ నిర్మాణం, ఐడిఎస్‌ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులకు మంత్రి శ్రీధర్ బాబు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, మృత్యుంజయం, జిల్లా అధికారులు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. దాదాపు 4.79 కోట్ల వ్యయంతో మౌలిక వసతుల కల్పన, ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, నగర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని, గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. సుడా వాణిజ్య భవన నిర్మాణానికి 4 కోట్ల వ్యయం ఉండగా, ఇప్పటికే 2 కోట్లు మంజూరయ్యాయని, వాటితో పనులు ప్రారంభించామని చెప్పారు. ఐడిఎస్‌ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరణ పనులకు 79 లక్షలు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. పనుల నాణ్యతపై అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. మానేరు రివర్ ఫ్రంట్ పనులను త్వరలో పూర్తి చేసి, నగరానికి తలమానికంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత యూనివర్సిటీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు.

# అల్ఫోర్స్ పాఠశాలలో నులిపురుగుల నివారణ



**కరీంనగర్, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. వి. నరేందర్ రెడ్డి విద్యార్థుల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. ఆరోగ్యకరమైన అలవాట్లు, పౌష్టికాహారం పట్ల శ్రద్ధతో విద్యార్థులు చదువులో రాణించగలరని సూచించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నవాబుపేటలో పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



**నవాబుపేట, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నవాబుపేట ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్లను బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ పంపిణీ చేశారు. మోదీ కానుకగా సీఎస్సార్ నిధులతో 20 వేల సైకిళ్లు విద్యార్థులకు అందజేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం






**ఆమనగల్లు, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారీ మండిపడ్డారు. సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో ఆమనగల్లు గాంధీ చౌక్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలతో పాటు పింఛన్ పెంపు, మహిళలకు నెలకు రూ.2,500, ఆడపిల్లల పెళ్లికి తులం బంగారం, రైతులకు భరోసా, రుణమాఫీ, తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్, ప్లాట్ వంటి హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆచారీ ఆరోపించారు. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని చెప్పి కొంతమందికే రూ.12 వేలు అందించారని, రుణమాఫీ రూ.2 లక్షలు అని ప్రకటించి 50 శాతం మందికే మాఫీ చేశారని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కూడా కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించి పేదలను మోసం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.5 లక్షలలో రూ.2.50 లక్షలు ప్రధానమంత్రి ఆవాస్



యోజన కింద కేంద్రం అందిస్తోందని తెలిపారు. సన్నబియ్యం, ఇతర పథకాలలో కేంద్ర నిధులే ప్రధానమని గుర్తుచేశారు. ఆమనగల్లుపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వివక్ష చూపుతున్నారని, అభివృద్ధి పనులు చేపట్టడం లేదని ఆచారీ ఆరోపించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థల వివాదం, రోడ్డు నిర్మాణాలు, పాత ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగులపై స్పష్టత లేకపోవడం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీశారు. తలకొండపల్లి నుంచి ఆమనగల్లు సందబావి వరకు నిర్మిస్తున్న రోడ్లలో ఇండ్లు కోల్పోయిన పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పోలేపల్లి వరకు రోడ్డు గుంతల మయంగా మారిందని, వెంటనే నిర్మాణం చేపట్టకపోతే పాదయాత్ర చేస్తానని హెచ్చరించారు.ధర్నా అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అర్హులైన పింఛన్ లబ్దిదారులు కలిసి తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ లలితకు అందజేశారు. కార్యక్రమంలో కండె హరిప్రసాద్, గోరటి నర్సింహ్మా, రాంపాల్నాయక్, మాండన్ శ్రీకాంత్ సింగ్, జంతుక జానయ్య, చెక్కల లక్ష్మణ్, దుడ్డు కృష్ణయాదవ్, చెన్నకేశవులు నరేందర్ రాథోడ్, కోనాపురం జగన్, రేవల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు




**కరీంనగర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వేదిక, సీటింగ్, వర్షం నేపథ్యంలో జాగ్రత్తలు, అత్యవసర వైద్య సేవలపై దిశానిర్దేశం చేశారు.జిల్లా ప్రగతి నివేదిక, శకటాల ప్రదర్శన, స్టాల్స్ ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రతిబింబించాలన్నారు. ప్రొటోకాల్ ప్రకారం అతిథులకు ఆహ్వానాలు పంపించాలని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకం సంఘాల ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి



**కరీంనగర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సహకార సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని జిల్లా అధ్యక్షుడు చిగుర్ల శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన 7 జిల్లాల్లో ఇంకా ఎన్నుకోని సంఘాలకు ఎన్నికలు జరిపి అభివృద్ధికి దోహదపడాలని కోరారు. గొర్రెలకు సీజనల్ వ్యాధుల నివారణకు టీకాలు, మందులు అందించేందుకు పశు సంవర్ధక శాఖ ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. కురుమ, యాదవ వర్గాలకు 80 శాతం సబ్సిడీతో మినీ పాల డైరీలు, వాణిజ్య రంగాల్లో 50 శాతం సబ్సిడీ రుణాలు, రాజకీయ రిజర్వేషన్, నామినేట్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.జీవో 559 ప్రకారం ప్రభుత్వ భూమి కేటాయించి, గొర్రెల షెడ్‌లు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని, వారసంత నిర్వహణ కోసం మండలానికి ఒక ఎకరా భూమి కేటాయించాలని కోరారు. చెరువు కట్టలు, కాలువ గట్లపై మేకలు మేపేందుకు జీవో 1016 ప్రకారం అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గాగిరెడ్డిపల్లిలో నులిపురుగుల నివారణ




**హుస్నాబాద్, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నేషనల్ డివార్మింగ్ డే సందర్భంగా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రం, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. భోజనం అనంతరం మందులు ఇచ్చి విద్యార్థులను గంటసేపు పరిశీలించారు. ఆరోగ్య రీత్యా ఈ మాత్రలు అవసరమని వైద్య సిబ్బంది తెలిపారు.

## బీసీ కథనభేరి సభ ఏర్పాట్ల పరిశీలన



**కరీంనగర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఈనెల 14న కరీంనగర్ మహాత్మా జ్యోతిబాపులే మైదానంలో నిర్వహించనున్న బీసీ కథనభేరి సభ ఏర్పాట్లను మాజీ మంత్రి గంగుల కమలాకర్, మధుసూదనాచారి, తలసాని శ్రీనివాస్ యాదవ్ పరిశీలించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. కార్యక్రమంలో పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి, గడపగడపకు సంక్షేమం



**పెద్దపల్లి,ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అప్పన్నపేట, బొంపల్లి, మేరపల్లిలో 1.10 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. మహిళా సంఘ భవనం, కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

## నూతన సంఘాల ఏర్పాటులో ఆదర్శంగా నిలవాలి




**కరీంనగర్, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అర్హులైన మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, కిషోర బాలికలను స్వయం సహాయక సంఘాలలో చేర్చే ప్రక్రియలో కరీంనగర్ జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో డిపిఎంలు, ఏపిఎంలు, సీసిలు, మండల సమాఖ్య ప్రతినిధులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సంఘాలలో లేని అర్హులను గుర్తించేందుకు సర్వే నిర్వహించాలని, సదరం జాబితా, చేయుత పెన్షన్ ఆధారంగా వృద్ధుల సంఘాలు, దివ్యాంగుల సంఘాలు, 15-18 ఏళ్ల బాలికలతో కిషోర బాలికల సంఘాలు నెలాఖరు వరకు ఏర్పాటు చేయాలని సూచించారు. నిరక్షరాస్యుల వివరాలను ఉల్లాస్ ఆప్ లో నమోదు చేయాలని, తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా విద్యా అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీధర్, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జె. రవికుమార్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, మండల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## చర్లబూత్కుర్‌లో నులిపురుగు నివారణ




**కరీంనగర్, ఆగస్టు 11(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చర్లబూత్కుర్ మండల పరిషత్ పాఠశాలలో నులిపురుగు నివారణ దినోత్సవం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ మనోహర్ నేతృత్వంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. రక్తహీనత నివారణకు ఇది ఉపయుక్తమని తెలిపారు. హాజరుకాని విద్యార్థులకు మరుసటి రోజు మందులు ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అదే సందర్భంగా నాలుగో తరగతి ఆంగ్ల బోధనను పరిశీలించి ఉపాధ్యాయురాలు జ్యోతిని అభినందించారు.

# సెప్టెంబర్‌లో యూఎన్ జనరల్ అసెంబ్లీ.. భేటీకానున్న మోదీ-జెలెన్‌స్కీ



**న్యూఢిల్లీ ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీతో భారత ప్రధాని నరేంద్ర మోదీ సుదీర్ఘంగా ఫోన్‌లో సంభాషించారు. ఈ మేరకు ఇద్దరు నేతలు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. రెండుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, ప్రస్తుత అంతర్జాతీయ దౌత్య పరిస్థితిని చర్చించినట్లు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఉక్రెయిన్ ప్రజలకు హృదయపూర్వక మద్దతు ఇచ్చిన మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రష్యా దాడులపై మోదీకి వివరించినట్లు చెప్పారు. రష్యా సైన్యం ఉక్రెయిన్ నగరాలు, గ్రామాలను ఎలా లక్ష్యంగా చేసుకుంటుందో చెప్పారు. డజన్ల కొద్దీ జనం గాయపడిన జపోరిజియా బస్ స్టేషన్‌పై దాడిని సైతం ప్రస్తావించారు. ఈ దాడి ఉద్దేశపూర్వకంగా జరిగినట్లుగా ఆరోపించారు. యుద్ధాన్ని ముగించేందుకు దౌత్యపరమైన అవకాశం ఉందన్నారు. రష్యా కాల్పుల విరమణకు సుముఖత చూపడానికి బదులుగా ఆక్రమణ, హత్యలను కొనసాగించాలని చూస్తోందని.. శాంతిని పునరుద్ధరించేందుకు చేస్తున్న తన ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉక్రెయిన్‌కు సంబంధించిన అన్ని సమస్యలను ఉక్రెయిన్ భాగస్వామ్యంతో మాత్రమే పరిష్కరించాలని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. చర్చల ఇతర ఫార్మాట్స్ అసమర్థమైనవని ఆయన అభివర్ణించారు. అలాంటి ప్రయత్నాలు ఫలితాలను ఇవ్వవని అన్నారు. ఈ సంభాషణలో ఇద్దరు నాయకులు రష్యాపై విధించిన ఆంక్షలపై సైతం చర్చించారు. రష్యా ఆర్థిక సామర్థ్యాన్ని తగ్గించుకోవడానికి, యుద్ధం కొనసాగింపుకు ఆర్థిక సహాయం చేయలేని విధంగా రష్యా ఇంధనం, ముఖ్యంగా చమురు ఎగుమతిని పరిమితం చేయడం అవసరమని జెలెన్‌స్కీ తెలిపారు. రష్యాను ప్రభావితం చేసే అవకాశం ఉన్న ప్రతి నాయకుడు మాస్కోకు సరైన సందేశాన్ని పంపాలని కోరారు. సెప్టెంబర్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా వ్యక్తిగతంగా సమావేశమయ్యేందుకు ఇద్దరు నేతలు అంగీకరించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ సైతం ట్వీట్‌లో స్పందిస్తూ.. ఇటీవల పరిణామాలను తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. రష్యాతో వివాదాన్ని, శాంతియుతంగా పరిష్కరించుకోవాలని.. ఈ విషయంలో సాధ్యమైనంత సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఉక్రెయిన్‌తో సంబంధాలను బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఇదిలా ఉండగా.. ఈ నెల 15న అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భేటీకి ముందు ఇద్దరు నేతలు మాట్లాడుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. వాస్తవానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని అలాస్కాకు ఆహ్వానించే విషయాన్ని వైట్‌హౌస్ పరిశీలిస్తున్నట్లుగా ఓ నివేదిక తెలిపింది.

## ఎన్నికల సంఘాన్ని బీజేపీ రిగ్గింగ్ మిషన్‌లా మార్చింది



**న్యూఢిల్లీ ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** లోక్‌సభ లో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ కి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మద్దతు పలికారు. బీజేపీ , ఎలక్షన్ కమిషన్ కలిసి నేరపూరిత మోసాలకు పాల్పడ్డాయంటూ రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై దర్యాప్తు చేయించాలని స్టాలిన్ డిమాండ్ చేశారు. ఈసీని బీజేపీ ఒక రిగ్గింగ్ మిషన్‌లా మార్చిందని మండిపడ్డారు. పోలింగ్‌కు సంబంధించి జరుగుతున్న అక్రమాలపై పోరాటంలో కాంగ్రెస్‌తో డీఎంకే కలిసి నడుస్తుందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే అపహాస్యంపాలు చేస్తుంటే చూస్తూ ఊరుకోలేమని అన్నారు. రాహుల్ ఆరోపణలపై దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే ఇవాళ ఢిల్లీలో విపక్ష పార్టీల ఎంపీలు నిర్వహించిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా పలువురు విపక్ష ఎంపీలు బ్యారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రాహుల్, ప్రియాంక సహా పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## నిషేధిత జాబితాలో మరిన్ని పార్టీలు

### రెండోదశలో 476 పార్టీలను గుర్తించిన ఇసి




**న్యూఢిల్లీ, ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చట్టబద్ధతను పాటించని రాజకీయ పార్టీలపై ఈసీ కఠిన చర్యలు చేపడుతోంది. దేశవ్యాప్తంగా మరో 476 పార్టీలను రద్దు చేసే దిశగా చర్యలను మొదలు పెట్టినట్లు- కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇటీ-వల 334 పార్టీలను రద్దు చేసిన ఈసీ.. తాజాగా రెండో రౌండ్‌లో మరో 476 పార్టీలను గుర్తించి.. వాటిపై వేటు- వేసే ప్రక్రియను కొనసాగిస్తోంది. తాజాగా డీలిస్ట్ చేసేందుకు గుర్తించిన పార్టీల జాబితాలో ఏపీ నుంచి 17 పార్టీలు ఉండగా.. తెలంగాణ నుంచి 9 పార్టీలు ఉన్నట్లు- ఈసీ పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు చేపట్టిన సమగ్రమైన వ్యూహాల్లో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఈసీ పేర్కొంది. 2019 నుంచి ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనైనా పోటీ- చేయని రాజకీయ పార్టీలను గుర్తించి, జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు- తెలిపింది. ఇందులో భాగంగానే తొలి రౌండ్‌లో ఆగస్టు 9న 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా.. రెండో దశలో మరో 476 పార్టీలను గుర్తించినట్లు- వెల్లడించింది. తాము డీలిస్ట్ చేసిన పార్టీలేవీ.. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 29సీ, 29బీ ఆదాయపన్ను చట్టం-1961, ఎన్నికల గుర్తులు ఆర్డర్ 1968 కింద ఉన్న ప్రయోజనాలను పొందలేవని ఈసీ స్పష్టం చేసింది.

## ప్రెస్ టెంట్‌పై ఇజ్రాయెల్ దాడులు..

### ఐదుగురు ఆల్ జజీరా జర్నలిస్ట్‌లు మృతి




**హమాస్ ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హమాస్ అంతమే లక్ష్యంగా గత 22 నెలలుగా గాజా నగరంపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. తాజాగా ఐడీఎఫ్ జరిపిన దాడుల్లో ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ ఆల్ జజీరా కు చెందిన ఐదుగురు జర్నలిస్ట్‌లు ప్రాణాలు కోల్పోయారు. అల్-షిఫా ఆసుపత్రి సమీపంలో ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఈ దాడుల్లో ఆస్పత్రి బయట ఉన్న ప్రెస్ టెంట్ ధ్వంసమైంది. అందులో ఉన్న ఐదుగురు జర్నిలస్ట్‌లు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ కూడా ధృవీకరించింది.ఐడీఎఫ్ జరిపిన దాడుల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. అందులో ఐదుగురు తమ పాత్రికేయులేనని అల్ జజీరా మీడియా సంస్థ పేర్కొంది. అల్ జజీరా కరస్పాండెంట్స్ అనాస్ అల్ షరీఫ్, మహమ్మద్ ఖ్రీకె, కెమెరామెన్‌లు ఇబ్రహీం జహీర్, మోమెన్ అలివా, మహ్మద్ నౌఫల్ మరణించినట్లు సంస్థ తెలిపింది. అయితే, అనాస్ అల్ షరీఫ్ ఓ ఉగ్రవాది అని ఇజ్రాయెల్ ఆరోపించింది. అతడు హమాస్ టెర్రరిస్ట్ సెల్‌కు హెడ్‌గా పనిచేసినట్లు ఆరోపించింది. జర్నలిస్టు ముసుగులో ఉన్న టెర్రరిస్ట్ షరీఫ్‌ను లక్ష్యంగా చేసుకుని దాడి చేసినట్లు ఐడీఎఫ్ స్పష్టం చేసింది.కాగా, ఈ దాడికి కొన్ని నిమిషాల ముందు అనాస్ అల్ షరీప్ తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. గాజా నగరంలో ఇజ్రాయెల్ బాంబు దాడులను తీవ్రతరం చేసిందని ట్వీట్ చేశాడు. ఈ ట్వీట్ పెట్టిన కాసేపటికే ఇజ్రాయెల్ సైన్యం జరిపిన దాడిలో అతడు మరణించినట్లు అంతర్జాతీయ మీడియా తెలిపింది.

## మాది అణ్వాయుధ దేశం.. మేం నాశనమైతే సగం ప్రపంచాన్ని మాతో తీసుకెళ్తాం..

### భారత్‌పై నోరుపారేసుకున్న పాక్ ఆర్మీ చీఫ్



**న్యూఢిల్లీ ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆపరేషన్ సిందూర్‌తో భారత్ చేత చావుదెబ్బ తిన్నప్పటికీ దాయాది పాకిస్థాన్ తీరులో ఎలాంటి మార్పూ లేదు. తాజాగా పాకిస్థాన్ ఆర్మీ ఫీల్డ్ మార్షల్ సయ్యద్ అసిం మునీర్ మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన భారత్ పై నోరు పారేసుకున్నారు. తమది అణ్వాయుధ దేశమని, అవసరమైతే అణుయుద్ధానికి దిగుతామంటూ బహిరంగంగా బెదిరింపులకు దిగారు. తాము నాశనమైతే.. తమతోపాటు సగం ప్రపంచాన్ని తీసుకెళ్తామంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఫ్లోరిడాలోని టాంపాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మునీర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా సింధునది వివాదాన్ని ప్రస్తావిస్తూ.. భారత్‌పై నోరుపారేసుకున్నారు. సింధు నది భారతీయుల ఆస్తిఏమీ కాదంటూ వ్యాఖ్యానించారు. ఆ నదిపై భారత్ డ్యామ్‌లు నిర్మించే వరకు ఎదురు చూస్తామని చెప్పారు. తమ వద్ద క్షిపణులకు ఎలాంటి కొదవ లేదని, ఆ డ్యామ్‌లను పది క్షిపణులతో పేల్చేస్తామని హెచ్చరించారు. భారత్ నుంచి తమ అస్థిత్వానికి ముప్పు ఏర్పడితే, తాము నాశనం అవుతూనే సగం ప్రపంచాన్ని నాశనం చేస్తామంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. కాగా, అసిం మునీర్ యూఎస్ సందర్శనకు వెళ్లడం రెండు నెలల్లో ఇది రెండోసారి కావడం గమనార్హం. ఈఏడాది జూన్‌లో అసిం మునీర్ అమెరికాలో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీ సందర్భంగా ట్రంప్ వైట్ హౌస్‌లో మునీర్‌కు ప్రత్యేకంగా విందు కూడా ఇచ్చారు. ప్రతీకార సుంకాల నేపథ్యంలో భారత్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో.. వాషింగ్టన్‌తో పాకిస్థాన్ సంబంధాలు బలపడుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

## జాతీయ క్రీడా పరిపాలన, యాంటీడోపింగ్ బిల్లులకు లోక్‌సభ ఆమోదం




**న్యూఢిల్లీ ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ క్రీడా పరిపాలనా బిల్లు, జాతీయ యాంటీ-డోపింగ్ సవరణ బిల్లులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఆ బిల్లులను క్రీడాశాఖ మంత్రి మన్సూక్ మాండవీయ ఇవాళ సభలో ప్రవేశపెట్టారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత క్రీడల్లో జరిగిన అతిపెద్ద సంస్కరణజాతీయ క్రీడా పరిపాలన బిల్లు అని మంత్రి తెలిపారు. క్రీడాకారులు వైభవోపేతంగా వెలిగిపోవాలన్న ఉద్దేశంతో క్రీడా గవర్నెన్స్ బిల్లును తీసుకువచ్చినట్లు మంత్రి చెప్పారు. క్రీడా వ్యవహారాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే ఉద్దేశం కూడా ఉన్నట్లు ఆయన చెప్పారు.యాంటీ డోపింగ్ బిల్లు కూడా కొత్త చట్టమే అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న డోపింగ్ విధానాలను ఇది సమర్థిస్తుందన్నారు. పారదర్శకంగా డోపింగ్ చర్యలు చేపట్టే విధంగా చూడనున్నట్లు చెప్పారు. ఒకవైపు బిల్లుపై చర్చ జరుగుతుంటే.. విపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. బీహార్‌లో జరిగిన సిర్ ప్రక్రియపై చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, నేషనల్ యాంటీ డోపింగ్ బిల్లును పాస్ చేశారు. రెండు క్రీడా బిల్లులు పాసైన తర్వాత తాత్కాలిక చైర్ సంధ్యా రే లోక్‌సభను సాయంత్రం 4 గంటల వరకు వాయిదా వేశారు.

## ఓట్లను లూటీ చేశారు

### - అఖిలేష్ యాదవ్ మండిపాటు

**న్యూఢిల్లీ ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉత్తరప్రదేశ్ సహా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఓటరు జాబితాల తయారీలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినప్పటికీ ఎన్నికల కమిషన్ వాటిని అరికట్టలేకపోయిందని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ విమర్శించారు. ఉత్తరప్రదేశ్‌లో అధికార బిజెపితో అధికారులు కుమ్మక్కయ్యారని, ఓట్లను లూటీ చేశారని మండిపడ్డారు. పార్లమెంట్ కాంప్లెక్స్‌లో సోమవారం అఖిలేష్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల అవకతవకలపై తమ పార్టీ పదే పదే ఫిర్యాదులు చేసినప్పటికీ కమిషన్ వాటిని పట్టించుకోలేదని చెప్పారు.

## 2024-25 ఆర్థిక సంవత్సరంలో.. 2.17 లక్షల నకిలీ కరెన్సీ నోట్లు గుర్తింపు



**న్యూఢిల్లీ ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** 2024-25 ఆర్థిక సంవత్సరంలో వివిధ డినామినేషన్లకు చెందిన 2.17 లక్షలకు పైగా నకిలీ కరెన్సీ నోట్లను గుర్తించారు. ఇందులో 1.17 లక్షలకుపైగా కొత్త రూ.500 నకిలీ నోట్లు ఉన్నాయి. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్‌సభకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 2.23 లక్షలకుపైగా నకిలీ నోట్లను గుర్తించినట్లు తెలిపారు. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరంలో వివిధ డినామినేషన్లకు చెందిన 2.17 లక్షలకు పైగా నకిలీ నోట్లు బయటపడినట్లు చెప్పారు. ఇందులో అత్యధికంగా కొత్త రూ.500కు చెందిన 1,17,722 నకిలీ నోట్లు ఉన్నాయని అన్నారు. అలాగే రూ.100 డినామినేషన్లకు చెందిన 51,069 నకిలీ నోట్లు, రూ.200కు చెందిన నకిలీ నోట్లు 32,660 ఉన్నాయని పార్లమెంట్‌కు వెల్లడించారు.కాగా, కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)తో సంప్రదించి కరెన్సీ నోట్ల భద్రతను సమీక్షిస్తున్నది ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. ఆర్బీఐ చట్టం 1934లోని సెక్షన్ 25 ప్రకారం కొత్త భద్రతా ఫీచర్లు, కొత్త డిజైన్లు ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తద్వారా నకిలీ నోట్ల కట్టడికి నిరంతరం ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. ఆర్బీఐకు సంబంధించిన ఇతర ప్రశ్నలకు కూడా కేంద్ర మంత్రి సమాధానమిచ్చారు.

## టర్కీని వణికించిన భూకంపం



**ఇస్తాంబుల్ ఆగస్టు 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** టర్కీని భూకంపం వణికించింది. బలికెసిర్ ప్రావిన్సులో ఆదివారం సాయంత్రం భూప్రకంపనలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.1గా నమోదైంది. ఈ భూకంప తీవ్రతకు 200 కిలోమీటర్ల దూరంలోని ఇస్తాంబుల్‌లోనూ భూమి కంపించింది. భూకంపం ధాటికి సిందిర్గి పట్టణంలో దాదాపు 16 భవనాలు నేలమట్టం అయ్యాయి. శిథిలాల కింద చిక్కుకుని 29 మంది తీవ్రంగా గాయపడగా, ఓ యువతి ప్రాణాలు కోల్పోయింది. శిథిలాలను తొలగించేందుకు అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.